శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## జొన్నవాడకు చేరుకున్న కంచికామకోటి పీఠాదిపతులు శ్రీశంకర విజయేంద్ర సరస్వతీ స్వామి వారు



**బుచ్చి మే 1 ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి సన్నిధిలో జరుగుతున్న మహాకుంభాభిషేకానికి కంచికామకోటి పీఠాదిపతులు శ్రీశంకర విజయేంద్ర సరస్వతీస్వామి వారు ఆదివారం జొన్నవాడకు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. రాజ్యసభసభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ప్రశాంతిరెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త కొలను రాజారెడ్డి, పూజితమ్మ దంపతులు ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు, ఆలయ ఇఒ డబ్బుగుంట వేంకటేశ్వర్లు, పాలక మండలి సభ్యులు తిరువాయిపాటి నందకుమార్, తిరుమూరు సుప్రజ, గుమ్మ రఘురామయ్య, ఆములూరు విమలమ్మ, గుంటూరు కామేశ్వరీ, బట్టేపాటి విజయమ్మ, ముంగర శివకుమార్, కాగొల్లు పద్మ, ఎక్స్ అఫిషియా సభ్యులు ఎస్ శశిశేఖర్‌శర్మ, ఆలయ అర్చకులు స్వామి వారికి మంగళవాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ చైర్మన్ పుట్టా సుబ్రమణ్యంనాయుడు తెలిపారు.



## వైభవంగా సీతారాముల కళ్యాణం



అనంతసాగరం, మే1 ప్రభాతవార్త: మండలంలోని ఎగువపల్లి రామాలయంలో సోమవారం శ్రీశ్రీశ్రీ సీతారాముల ద్వివింశతి 22వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీసీతారాముల కళ్యాణోత్సవం వైభవంగా జరిగింది. శ్రీసీతారాముల భక్తమండలి సభ్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆలయ వార్షికోత్సవం మూడురోజులపాటు వైభవంగా జరుపుకోవడం ఆనవాయితీగాఅన్నారు. ఈమూడురోజులు ప్రత్యేకపూజలు, అన్నదానం, సాంస్కృతికకార్యక్రమాలునిర్వహించినట్లువారు తెలిపారు. గ్రామస్తులు , భక్తులు పాల్గొన్నారు

# వామపక్షాల ఆధ్వర్యంలో అట్టహాసంగా "మేడే" వేడుకలు

- జెండా ఆవిష్కరణలు, సభలు, ర్యాలీలతో హోరెత్తిన సింహపురి
- పోరాడి సాధించిన కార్మిక హక్కులను కాలరాస్తే సహించం
- కేంద్రంలో మోదీ, రాష్ట్రంలో జగన్‌లకు తగిన గుణపాఠం చెప్పాలి
- బహిరంగసభలో వామపక్ష నాయుకుల ధ్వజం








**నెల్లూరు, మే1 ప్రభాతవార్త-విద్య** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే వేడుకలను సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాల ఆద్వర్యంలో సోమవారం అట్టహాసంగా నిర్వహించారు. ఇందులో బాగంగా నగరంలోని ప్రధాన కూడళ్లలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తల ఆద్వర్యంలో జెండా ఆవిష్కరణలు, బహిరంగ సభలు, డప్పు జాతాలు, భారీర్యాలు నిర్వహించారు. ఎర్ర చొక్కాలుధరించి, ఎర్రజెండాలను చేతబూని కాంమ్రేడ్స్ నిర్వహించిన కవాతుతో సింహపురి నగరం హోరెత్తింది. సోమవారం ఉదయం నగరంలోని స్థానిక కనకమహాల్ సెంటర్‌లోని పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహానికి సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ, సిపిఐ ఆల్‌ఇండియా ఎగ్జిక్యూటివ్ సభ్యులు రవుల వెంకయ్యలు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఏ బేబీ, జిల్లా కార్యదర్శి మూలం రమేష్‌లు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. యువత పుచ్చలపల్లి సుందయ్య ఆశయ సాధనకోసం కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, నగర కార్యదర్శి సిరాజ్, సిపిఎం నాయకులు ఎం.మెహనరావు, మాదాల వెంకటేశ్వర్లు, కత్తి శ్రీనివాసులు, నాగేశ్వరరావు, మస్తాన్‌బీ, నాగేంద్ర, లీలామెహన్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

**కార్మిక హక్కులను కాలరాస్తే సహించం:** గత 15 రోజులుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేఖ విదానాలను ఎండగడూ ప్రజల్లో చైతనం కలిగించేందుకు వామపక్షాల సంయుక్త ఆద్వర్యంలో నిర్వహించిన ప్రచారజాతా ముగింపు కార్యక్రమాన్ని సోమవారం మేడే సందర్భంగా నగరంలోనిస్దానిక నర్తకీ సెంటర్‌లో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావులు పాల్గొని మాట్లాడారు. అమెరికా దేశంలోని చికాగో నగరంలో పని దినాలు తగ్గించాలని కార్మికులకు, యాజమాన్యాలకు జరిగిన పోరులో అనేక మంది కార్మికులు అసువులు బాసారని, వారి నెత్తురునుండి పుట్టుకోచ్చిన ఎర్రజెండా నే కమ్యునిష్టు పార్టీలన్నారు. అనేకమంది కార్మికుల ప్రాణత్యాగాల వలన సాధించిన 44 కార్మిక చట్టాలను దేశంలో మెదీ ప్రభుత్వం, రాష్ట్రంలో జగన్ ప్రభుత్వాలు కాలరాస్తున్నాయన్నారు. కేంద్రంలో మోదీ పాలన కార్పోరేట్, ప్రయివేట్ యాజమాన్యాలకు మేలు చేసే విధంగా కార్మికులు వారి హక్కులను కొల్పొయే విధంగా ఉన్నాయన్నారు. పేదలకు సంక్షేమాలు ఇవ్వడానికి ఆలోచించే ప్రభుత్వాలు బడా బాబులకు వేల కోట్ల రాయితీలను ఏవిధంగా ఇస్తున్నాయో అర్ధం కావటం లేదన్నారు. లాభాల బాటలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్దలను మెదీ ప్రభుత్వం కారుచౌకగా కార్పోరేట్ శక్తులకు కట్ట బెడుతుందని ఎన్నికల హామీలను నెరవేర్చటంలో మెదీ పూర్తిగా విఫలం చెందారన్నారు.

అలాగే నిత్యావసరాల ధరలు ఆకాశానంటుతున్నాయని, పెట్రో, డీజిల్, గ్యాస్ ధరలు నానాటి పెరిగిపోత్నున్నాయన్నారు. పేదల జీవన విధానం దుర్బరంగా మారిందని, ఆందోళన వ్యక్తంచేశారు. రైతులను ఇబ్బందులకు గుర్తిచేసే నల్ల చట్టాలను ప్రవేశ పెట్టారని, రైతులు సంవత్సరం పాటూ పోరాడి ఆయా చట్టాలను రద్దుచేయించుకున్నారన్నారు. వారి స్పూర్తితో కార్మికులు కూడా వారి హక్కుల సాదనకోసం పోరాటాలు సాగించాలని పిలుపునిచ్చారు. కేంద్రం సంగతి అటుంచితే రాష్ట్రంలో వైకాపా పాలన రాక్షస పాలనను తలపిస్తుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపితే అరెస్టులు చేయటం వారిని మానసి కంగా, శారీరకంగా హింసించటం దారుణమన్నారు. స్వయానా ముఖ్యమంత్రి బాబాయి హత్యకు గురైతే ఇంతరవరకు న్యాయం జరుగలేదని, ఇక సామాన్యుల పరిస్థితి ఏలా ఉంటుంతో ఆలోచించుకోవాలన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఆర్ధికంగా చితికిపోయామని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చేతకాని పాలన వల్లనే ఇటువంటి పరిస్థితి దారుపరించిందన్నారు.

ప్రజా వ్యతిరేఖ, కార్మిక వ్యతిరేఖ విధానాలకు పాల్పడిన ప్రభుత్వాలు మన గలిగినట్లు చరిత్రలో లేదని, ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు కూడా ఇదే గతి పట్టనుందన్నారు. రానున్న రోజుల్లో ఆయా ప్రభుత్వాలకు బుద్దిచెపేందుకు అందరూ ఏకం కావాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య, నాయకులు కత్తి శ్రీనివాసులు, మెహ నరావు, నాగేశ్వరావు, రామరాజు, సిరాజ్, మస్తాన్‌బీ, తదితరులు పాల్గొన్నారు.

**భారీ ర్యాలీ:** సిపిఎం, సిపిఐ ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వేడుకల్లో భాగంగా సోమవారం నగరంలోని స్దానిక ఎబిఎం కాం పౌడ్ నుండి భారీ ర్యాలీని నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక వ్యతిరఖ విధానాలను ఎండగడుతూ , భారీ నినాదాలు చేస్తూ ఈ ర్యాలీని వామపక్ష నాయకులు చేపట్టారు

## స్పందనలో ప్రజలు నుండి వినతులు స్వీకరణ



నెల్లూరు అర్బన్, మే1, ప్రభాతవార్త సోమవారం ఉదయం నెల్లూరు నగరంలోని కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ హరినారాయణన్, జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మలతోకలిసి స్పందన కార్యక్రమం నిర్వహించి వివిధ ప్రాంతాల ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్పందన కార్యక్రమానికి అందే మళ్లీ పునరావృత్తం కాకుండా సంతృప్తికర స్థాయిలో నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్పందన కార్యక్రమంలో ఏ ఒక్కరూ నిర్లక్ష్య ధోరణిని ప్రదర్శించకుండా జవాబుదారి తనంతో పరిష్కరించాలనిజిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీసీఈవో చిరంజీవి, మెప్మా, గృహనిర్మాణసంస్థ, ఐసిడిఎస్ పీడీలు రవీంద్ర, వెంకటదాసు, సౌజన్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి పెంచలయ్య, జిల్లా విద్యాశాఖాధికారి గంగాభవాని, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## అల్లీపురంలో పారిశుద్ధ్య పనులు తనిఖీ చేసిన మేయర్



**నెల్లూరు కార్పొరేషన్, మే1, ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లో పారిశుధ్య నిర్వహణ పనులు పర్యవేక్షణలో భాగంగా నెల్లూరు నగర మేయర్ స్రవంతి జయవర్ధన్ సోమవారం స్థానిక 12వ డివిజన్లోని అల్లీపురం పరిసర ప్రాంతాల్లోని విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డిశ్రీధర్‌రెడ్డి సూచనల మేరకు 12డివిజన్ అల్లీపురంలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పర్యవేక్షించామని తెలిపారు. చెత్త వ్యర్ధాలు ఎక్కడా కూడా కనిపించకుండా ప్రణాళికాబద్ధంగా ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని అధికారులను మేయర్ ఆదేశించారు. ఎక్కడైనా చెత్తవ్యర్ధాలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ప్రజలతో మేయర్ ప్రత్యక్షంగా స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డివిజన్ పరిధిలో పారిశుధ్య, తాగునీరు, వీధిదీపాలు, కుక్కలు, పందులు, సంచారం వంటి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలని మేయర్ అధికారులకుసూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకుకృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మొగుళ్లూరులో గడగడపకు మంత్రి కాకాణి



**పొదలకూరు మే 1 ప్రభాతవార్త** మండలంలోని మొగుళ్లూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామం అంతా తిరుగుతు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి మాట్లాడుతు సమస్యలు ఏమి వున్నా తన దృష్టికి తీసుకొని వస్తే తక్షణం పరిష్కరిస్తామని అన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. మొగుళ్లూరు గ్రామంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తండ్రి రమణారెడ్డి దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను ప్రేమాభిమానలతో మొగుళ్లూరు గ్రామస్తులు ఏర్పాటు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఈ విగ్రహాల ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో ప్రజలు మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి కుటుంబాన్ని ఏ విదంగా గుండెలలో పెట్టుకున్నారో సర్వేపల్లి నియోజకర్గం ప్రత్యేకించి పొదలకూరు మండలంలో తన తండ్రి హయాం నుండి తన కుటుంబాన్ని ఇప్పటి వరకు ఆదరించి అనేక సార్లు తన కుటుంబానికి చేదుడోవాదోడగా ఉన్న వారందరికి ధన్యవాదాలు తెలిపారు. పొదలకూరు మండలంలోని కాని ఇతర ప్రాంతాలలో కాని డాక్టర్ రాజశేఖరెడ్డి విగ్రహాలు అన్ని ప్రాంతాలలో ఉన్నాయని ప్రజలు ఎంతో ప్రేమానుబంధలతో ఏర్పరచిన ఆ విగ్రహాలతోపాటు తన తండ్రి కాకాణి రమణారెడ్డి విగ్రహాన్ని మొట్టమొదటి సారిగా మొళ్లూరు గ్రామంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహాం పక్కన ఏర్పాటుచేసి వారి ప్రేమాభిమానలను కనబరిచారని తన తండ్రితోఉన్న అనుబంధాలను గుర్తు చేస్తు గ్రామస్తులు నీరాజనం పట్టడం తాను ఎంతోరుణపడి ఉన్నానని అన్నారు. ఈకార్యక్రమంలో మొగుళ్లూరు వైసిపి నాయకులు, పొదలకూరు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# పెళ్లికొడుకుగా ముస్తాబై కోనకు బయలుదేరిన శ్రీవారు







**రాపూరు మే 1 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శ్రీపెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు స్వామివారు పెళ్లికొడుకుగా ముస్తాబై పెంచలకోనకు చేరుకున్నారు. ఇందులో భాగంగా ఉదయం గోను పల్లిలోని శ్రీవారి ఆలయంలో స్వామి వారి ఉత్సవ మూర్తులకు, ప్రత్యేక పూజలు నిర్వహించి పల్లకీలో ప్రత్యేక అలకంరణ నిర్వహించి కాలినడకను గోవింద నామస్మరణతో బోయులు కాలినడకన పల్లకీలో స్వామి వారిని గోవింద నామస్మరణతో తీసుకొని వెళ్లారు. పెద్దఎత్తున గోనుపల్లి గ్రామస్తులు స్వామి వారికి స్వాగతం పలుకుతు ఇండ్ల ముందు చలువ పందిళ్ళు వేసి టెంకాయిలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. స్వామి వారు గోనుపల్లి గిరిజన కాలనీకి చేరుకోగానే ఇంటి అల్లుడైన స్వామి వారికి గిరిజనులు సాంప్రదాయ బద్దమైన తేనే, ఇంగేటి గడ్డలు ,ఆరినారమొలత్రాడు వంటి అడవి దుంపలను స్వామి వారికి ప్రసాదంగా అందజేశారు. అనంతరం స్వామి వారు గొల్లబోయిన స్వామి దేవస్దానం వద్ద గొల్లబోయిన స్వామికి తొలి దర్శనం ఇచ్చారు. అనంతరం మేళతాళాలతో పెద్దఎత్తున భక్తులు పల్లకీ వెంటరాగా గోనుపల్లి నుండి సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న పెంచలకోనకు స్వామి వారు పల్లకిలో చేరుకున్నారు. ఆలయ ముఖద్వారం వద్దకు రాగానే అర్చక స్వాములు స్వామి వారికి స్వాగతం పలికి ఆలయానికి తీసుకొని వెళ్లారు. అక్కడ స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులకు పాలు, పెరుగు, తేనే, నెయ్యి పలురకాలైన పండ్ల రసాలు ,పలు రకాలైన సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేకంగా స్నప్న తిరుమంజనం ( అభిషేకం) నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు స్వామి వారి పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్ను తిరిపాల్‌రెడ్డి, సహాయక కార్యనిర్వహణాధికారి కోవూరు జనార్ధన్‌రెడ్డి, ఆలయ ప్రధానార్చకులు రామయ్యస్వామి, పెంచలయ్య స్వామి, అర్చకస్వాములు శశిస్వామి, త్రినాద్‌స్వామి, పలువురు పాలక మండలి సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## స్పందన పరిష్కారాలను వేగవంతం చేయండి



**నెల్లూరు కార్పొరేషన్, మే1, ప్రభాతవార్త** ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జరుగుతున్న స్పందన కార్యక్రమంలో అందుకున్న విజ్ఞప్తులకు వేగవంతంగాపరిష్కారాలు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ అదేశించారు. కార్యాలయంలోని కౌన్సిల్‌సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటు చేసిన స్పందన వేదికలో పాల్గొని డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వచ్చిన కాల్స్‌ను నేరుగా మాట్లాడారు. వివిధ సమస్యలపై 10ఫిర్యాదులు కమిషనర్ సంబంధిత విభాగం అధికారులకు తెలియజేసి గడువులోగా స్పష్టమైన పరిష్కారం అందించాలన్నారు. ఇంజనీరింగ్ విభాగం3, హౌసింగ్ ఫర్ ఆల్4, టౌన్‌ప్లానింగ్2, సిసెక్షన్ సంబంధించి 1 ఫిర్యాదును స్వీకరించారు. సమస్య లు పరిష్కరించిన తర్వాత ఫిర్యాదు దారునికి మెసేజ్ వచ్చేలా చూడాలని అదికారులకు సూచించారు. 2/1సచివాలయ సిబ్బంది విధులలో నిర్లక్ష్యం వహించినందుకు షోకాజ్ నోటీసు జారీ చెయ్యాలని అధికారులను కమిషనర్ ఆదేంచారు.

**ఫిర్యాదులపై ఫీల్డ్ విజిట్ చేస్తా.....** స్పందనలో వచ్చిన ఫిర్యాదులపై ప్రత్యేకంగా ఫీల్డ్‌విజిట్ చేస్తానని, సమస్యలు పరిష్కరించని అధికారులపై చర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. ఏపి సేవా పోర్టల్‌లో ఉన్న సాంకేతిక సమస్యలను నేరుగా తనకు వివరిస్తే, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అందించేందుకు కృషి చేస్తానని కమిషనర్ వెల్లడించారు. స్పందన వేదికలోఅందించే ఫిర్యాదుల సంఖ్యను తగ్గించేందుకు అధికారులంతా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఉన్నతాధికారులు తమ విభాగాల పనితీరును మెరుగుపరిచేందుకు ఆకస్మిక తనిఖీలు చేపట్టాలని కమిషనర్ సూచించారు.

## సాంకేతిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి




**కోవూరు మే 1 ప్రభాతవార్త:** ఇంజనీరింగ్ విద్యార్థులు మారుతున్న కాలానికి అణుగుణంగా నూతన సాంకేతిక పద్ధతులపై మరింత అవగాహన పెంచుకోవాలని కళాశాల డైరక్టర్ జి సుబ్బారావు తెలిపారు.కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు సోమవారం వ్యాల్యుయాడెడ్ కోర్సులపై వర్క్‌షాపు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో వివిధ ఇంజనీరింగ్ ఉపకరణాల యొక్క పని తనాన్ని పరిరక్షించడమే ప్రధాన ద్యేయమన్నారు. ఈవర్క్‌షాపును విద్యార్థులు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిఫల్ డాక్టర్ కె సందీప్‌కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో రిసోర్స్‌పర్సన్ ఏ సాయి చరణ్, విభాగాదిపతి డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు,కార్యక్రమ సమన్వయకర్త జాషువా ఉన్నారు.

## కార్మిక శక్తిని చాటిచెప్పేదే మేడే



**కావలి, మే 1 ప్రభాతవార్త:** కార్మిక శక్తిని చాటిచెప్పేదే మేడే అని తెలుగుదేశం పార్టీ నేతలు తెలిపారు. కావలి పట్టణ టిడిపి కార్యాలయం వద్ద సోమవారం టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాల మేరకు మేడే దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిఎన్‌టియుసి జెండాను ఆవిష్కరించి కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి,జై తెలుగుదేశం, మాలేపాటి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం కార్యక్రమంలో వక్తలు మాట్లాడారు. మానవ శ్రమశక్తి విలువను సగర్వంగా చాటుతున్న ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు జరుపుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. పారిశ్రామిక రంగం ఎంతగా అభివృద్ధి చెందినా మానవ శ్రామికుల అవవసరం ఖచ్చితంగా వుండాల్సిందేనని స్పష్టం చేశారు. కార్మికులు మూడు పూటలా అన్నం తినాలంటే వైసిపి ప్రభుత్వం గద్దె దిగాలని చంద్రబాబునాయుడు మళ్లీ ముఖ్యమంత్రిగా కావాలని తెలిపారు. వేలాదిగా పనిచేస్తున్న అన్ని విభాగాల కార్మికుల సమస్యలు తీర్చేందుకు తెలుగుదేశం పార్టీ అహర్నిశలు పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, టిఎన్‌టియుసి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సోమశిల హైలెవెల్ కెనాల్ పనులు ప్రారంభించాలి



**నెల్లూరుఅర్బన్,మే1,ప్రభాతవార్త:** సోమశిల హైలెవల్ కెనాల్ పనులు ప్రారంభించాలని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ జిల్లా కలెక్టర్ హరినారాయణ్‌కువ విజ్ఞప్తి చేశారు.నెల్లూరు జిల్లాలోని మెట్టప్రాంతాలైన ఆత్మకూరు-ఉదయగిరి నియోజకవర్గాలలోని గ్రామలకు సోమశిల జలాశయం నుండి లిఫ్టు పద్ధతిలో నీరందించేందుకు 2013లో ప్రభుత్వం శంకుస్థాపన చేసింది.ఈ ప్రాజెక్టుకు అవసరమైన ఐదు లిఫ్టు మోటార్లను ఏర్పాటు చేశారు.అయితే నీటిని నిల్వ ఉంచే బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లను ఒకటి కూడా పూర్తి చేయలేదు.పడమట నాయుడుపల్లి రిజర్వాయర్‌ఆర్‌అండ్‌ఆర్ ప్రాబ్లం ఉంది.పొంగూర రిజర్వాయర్ 65శాతం మేర పనులు చేశారు.నిధులు లేక పనులు నిలిపివేశారు.ఇసుకపల్లి రిజర్వాయర్ 40శాతం మేర పనులు పూర్తిచేయడం జరిగింది.పెగుళూరు రిజర్వాయర్ 15శాతం పనులు పూర్తిచేశారు.గుండెమడకల ,కంపసముద్రం పనులను మధ్యలోనే వదిలేశారు.90వేల ఎకరాలకు నీరు.రెండు లక్షల 35వేల మందికి త్రాగునీరు అందించే ఈ ప్రాజెక్టు పట్ల జగన్ సర్కారు నిర్లక్ష్యం వహించింది.ఆర్థిక ఇబ్బందులు భూసేకరణ ఫారెస్ట్ క్లియరెన్స్ సమస్యలతో ఈ ప్రాజెక్టు ఆగిపోయింది.ఈ ప్రాంత ప్రజల అభివృద్ధికోసం సోమశిల హైలెవల్ కెనాల్ పనులను ప్రారంభించాలని కలెక్టర్‌కు రమేష్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలోఅయినకోట రఘురామయ్య,నాటకరాని జైచంద్ర,దాసరి రాజేంద్రప్రసాద్,చిలక ప్రవీణ్‌కుమార ,వేరుశెట్టి నారాయణ,కులభాస్కర్,రాంబాబు,కంచర్ల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ తెల్లరాయి తవ్వకాలు



**అనంతసాగరం,మే1ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం బొమ్మువరం అగ్రహారం చెరువుసమీపంలో సోమవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు అక్రమ తెల్లరాయి తవ్వకాలు చేసినట్లు గ్రామస్తులు తెలిపారు .అక్రమార్కులపై అధికారులు చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు.

## ఉపాధిహామీ పథకం పూడికతీత పనులు పరిశీలన



**గుడ్లూరు,మే1,ప్రభాతవార్త:** మండలంలోని చెమిడితపాడు పంచాయతీలో ఉపాధిహామీ పథకం కింద జరుగుతున్న చెరువలో పూడికతీతపనులు పోట్లూరు పంచాయతీలో ఉపాధిహామీ నర్సరీని ప్రాజెక్టు డైరెక్టర్ జిలా నీటియాజమాన్య సంస్థ డి.వెంకటరావు పరిశీలించారు.కూలీలతో మాట్లాడుతూ ఉదయం 6నుండి 10గంటల వరకు పనిచేయాలని కనీసం4గంటల పనిచేయాలని చెప్పారు.కొలతల ప్రకారం పనిచేస్తే రోజుకుఇ 272రూ వస్తాయని తెలిపారు.పని ప్రదేశంలో షెడ్స్,నీళ్లు,మెడికల్ కిట్లు,ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు ఉండేలా చూడాలన్నారు.నర్సరీని చేసి చాలా బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరు ఎపిడి సంజీవరావు,పోట్లూరుసాంబశివరాజు,వినయ్,టిఎ.హరినారాయణ,మధుబాబు,మాల్యాద్రి,రాజు,చిత్తరి మల్లికార్జున,సాటితోట రాఘవయ్య తదితరులు ఉన్నారు.

## పశువైద్యశాలలకు ఫర్నీచర్ సరఫరా

**తోటపల్లి గూడూరు,మే1,ప్రభాతవార్త:** జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ద్వారా పశువైద్యశాలలు,ఆర్‌ఎల్‌యు కేంద్రాలకు ఆర్‌ఐడి ఎఫ్ నాబార్డు నిధులు ద్వారా ఆయా కేంద్రాలకు అవసరమైన ఫర్నీచర్ సరఫరా చేశారు.ఆయా కేంద్రాలకు అవసరమైన టేబుల్లు,లాంగ్‌బెంచ్‌లు,ఫైబర్ చైర్స్,5టైప్ చైర్స్,స్టీల్ అలమరలు అందించారు.దీంతో పశువైద్యశాలలో ఆర్‌ఎల్‌యు కేంద్రాలలోఫర్నీచర్ కొరత తీరినట్లు తెలుస్తుంది.డివిజన్ సైదాపురం మండలం గిద్దలూరు,తోటపల్లిగూడూరు వెటర్నరీ డిస్పెన్సరీ చిన్నచెరుకూరు ఆర్‌ఎల్‌యు కేంద్రం సైదాపురం మండలంలోని ఊటుకూరు ఆర్‌ఎల్‌యు కెంద్రం,పొదలకూరు మండలం విరువూరు ఆర్‌ఎల్‌యు కేంద్రం ఇందుకూరుపేట మండలం లేబూరు ఆర్‌ఎల్‌యు కేంద్రం కావలి డివిజన్ అల్లూరు మడలంనార్త మెపాడు,బుచ్చి తదితర పశువైద్యశాలలకు ఫర్నీచర్ రావడంతో రైతులకు వైద్యసిబ్బందికి ఎంతో అనుకూలంగా ఉన్నట్లు ఆయా వైద్యశాలలకు వచ్చిన రైతులు పశుసంవర్ధకశాఖ సేవలను కొనియాడారు.

## నూతన తహాశీల్దార్ బ్రహ్మాయ్య



**ఉలవపాడు,మే1,ప్రభాతవార్త:** నూతన తహాశీల్దార్‌గా ఆర్.బ్రహ్మాయ్య సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు.ఈయన గతంలో కొండాపురంతహాశీల్దార్‌గా విధులు నిర్వహించారు.పదవి బాధ్యతలు స్వీకరించిన నూతన తహాశీల్దార్‌కు ఉలవపాడు తహాశీల్దార్ కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛంతో అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బందితోపాటు సచివాలయ,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## కుళాయిల కనెక్షన్‌కు డబ్బులు అడిగిన పిట్టర్‌పై కమిషనర్‌కు ఫిర్యాదు

**నెల్లూరు కార్పొరేషన్,మే1,ప్రభాతవార్త:** నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని ముత్యాలపాలెంలో ఉన్న ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్ కోసం మహేష్ సచివాలయంలో 12,840రూ చలానా రూపంలో చెల్లించానని,అయినా సంబంధిత ఏరియా పిట్టర్ 22వేలు డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేశారని సోమవారం కౌన్సిల్ హాల్లో జరిగిన సంద్పన కార్పొరేషన్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు.రోడ్‌కటింగ మిషన్ అందుకు అవసరమైన కూలీలను ఫిర్యాదుదారుడే చేయించుకుంటానని పిట్టర్‌కు తెలిపినా 10వేలు ఇవ్వాల్సిందిగా డిమాండ్ చేసినట్లు ఫోన్‌వాయిస్ రికార్డ్ చేసినట్లు ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు.తొందరగా నా ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్ ఇవ్వాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## జగన్ మోహన్‌రెడ్డి పాలనంతా జగనాసుర రక్తచరిత్ర,,బొల్లినేని.



**కలిగిరి,మే01ప్రభాతవార్త;** ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 4సంవత్సరాల పరిపాలన జగనాసుర రక్తచరిత్రను తలపిస్తుందని తెలుగుదేశంపార్టీఉదయగిరి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు తెలిపారు.సోమవారం కలిగి రిలోని బొల్లినేని క్యాంపుకార్యాలయంలో రామారావు విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ జగన్‌పాలన రివర్స్‌లో జరుగుతుందన్నారు. ఈనాలుగుసంవత్స రాల పాలనలో ఎక్కడా అభివృద్ధి జరిగిన ధాఖలాలు లేవన్నారు.ఆక్రమంలో ఉదయగిరి నియోజకవర్గంలో జరుగు తున్న అబివృద్ధిపనులు, ఆగాయని అబివృద్ధి ఆగిందన్నారు.జగన్‌పాలనంతా దాసుకోవడం, దోసుకోవ డమేనన్నారు.అధికారంలోకివస్తే మద్యపాన నిషేదనిచెప్పి సొంద కంపెనాల నాసిరకం బ్రాండ్లను అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారన్నారు.ప్రభుత్వంపేరుతో మద్యంషాపులు నడుపుతున్నా ఆదాయమంతో జగన్ ప్యాలెస్‌కి చేరుతుందన్నారు.ఎక్కడచూసినా అరాచకాలు, ఆక్రందనలు వినిపిస్తున్నాయన్నారు. సొంత బాబాయి మృతిని రాజకీయాలకోసం వాడుకున్నారని, ఇప్పుడు తన సోదరుడైన వివేకానందరెడ్డి మృతికి కిరణమైన అవినాష్‌రెడ్డిని కాపాడే ప్రయత్న చేస్తున్నారన్నారు. దీనికోసమే డిల్లీలో లాబియింగ్ నడుపున్నాడు తప్ప ఆంద్రప్రదేశ్‌కు చేసిందేమీలేదన్నారు. కేంద్రాన్ని ఒప్పించి సాదించిందేమీలేదన్నారు. కుటుంభంలోని తన చెల్లిని, తల్లిని కాపాడలేని వ్యక్తి ఇక రాష్ట్ర ప్రజలనేమి కాపాడతారన్నారు.తెలంగాణాలో తన తల్లికి అవమా నం జరిగినా తన చెల్లిషర్మిలమ్మకు రెండుసార్లు పోలీసులు అరెస్టు చేసినా పట్టించుకోనివ్యక్తి జగన్మో హన్‌రెడ్డిఅన్నారు.అలాంటి నాయకుడు ఆంద్రప్రదేశ్ భవిష్యత్‌కోసం అడగాల్సిన డిమాండ్లు వదిలి, డిల్లీకివెళ్లి తమకేసులవిషయంలో వారికాళ్లపట్టుకుం టున్నారన్నారు.అందువలనే పోలవరంప్రాజెక్టుపనులు, ఉత్తరకాల్వ హైలెవల్ కెనాల్ లాంటి ప్రాజెక్టులు ఆగిపోయినాయన్నారు. అభివృద్ధి చెందాలన్నా మరలా అబివృద్ధి జరగాలన్నా మరలా మనందరం చంద్రబాబునాయుడ్ని ముక్యమంత్రిగా చూడాలన్నారు. ఈసందర్బంగా జగనాసుర కరపత్రాలు ప్రదర్శించి దహనం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు చీమల తాతయ్య, బిజ్జం వెంకట క్రిష్ణారెడ్డి,పేరేచర్లసుబ్బారావు,పూసాల వెంగపనాయుడు,వేణు,కల్లూరి చంద్రమౌళి ,కలిగిరి, కొండాపురం నాయకులకులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డికి ధన్యవాదాలు తెలిపిన వైసిపి నాయకులు



**వింజమూరు,మే1ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని సోమవారం వింజమూరు వైసిపి నాయకులు కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఊటుకూరు పంచాయతీపరిధిలోని ఇందిరానగర్ కాలనీలో విపిఆర్‌ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన మినరల్‌వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభానికి ముఖ్యఅతిథిగా వచ్చిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దృష్టికి గ్రామంలో లోవోల్టేజ్‌సమస్య ఉందని గ్రామస్తులు విన్నవించడంతో వెంటనే స్పందించిన ఆయన సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పి వెనువెంటనే వేమిరెడ్డి పరిష్కరించారు. దాంతో వింజమూరు మండల వైసిపి కన్వీనర్ రేవనూరు శ్రీనివాసులురెడ్డి , ఊటుకూరు మాజీ ఎంపిటిసి సభ్యులు రొడ్డాకొండయ్య,నాయకులు కొండపల్లి రమేష్, అన్నపురెడ్డి శ్రీనివాసులురెడ్డి, మండాది గోవిందరెడ్డి, బయపురెడ్డి విజయకృష్ణారెడ్డి తదితరులు వేమిరెడ్డిని నెల్లూరులో కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## నమ్మకంతో ఇచ్చిన పదవికి న్యాయం చేస్తా



**మర్రిపాడు,మే1ప్రభాతవార్త:** పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీని నమ్ముకొని పార్టీని అంటిపెట్టుకొని పార్టీకోసం శ్రమించే సామాన్యకార్యకర్త లనుండి నాయకుల వరకు వారి కష్టాలను గుర్తించి వారికి మహోన్నతమైన పదువులను కట్టబెట్టడంతో మేకపాటి కుటుంబీకుల తర్వాతే ఎవరైనా అనడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. మర్రిపాడు మండలం లో వైఎస్‌ఆర్ కాంగ్రెస్‌ఆపార్టీ ఆవిర్భావం నుండి పార్టీని నమ్ముకొని నిస్వార్థంగా పార్టీ కొరకు తన శక్తిమేరకు శ్రమించిన యువ నాయకుడు సోమల మాధవరెడ్డికి ఎట్టకేలకు మాజీ నెల్లూరు పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఆశీస్సులతో ఆయన తనయుడు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆదేశాల మేరకు భీమవరం సొసైటీ చైర్మెన్ పదవి వరించడం జరిగింది. ఈసందర్భంగా సోమవారం మర్రిపాడు మండల కేంద్రంలో ని అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రపత్యేక పూజలు నిర్వ హించి అక్కడి నుండి సొసైటీ కార్యాలయం వరకు కార్యకర్తలు, వైసిపి నాయకులతో ర్యాలీగా బాణాసంచా మోతల మధ్య వైఎస్‌ఆర్‌సిపి పార్టీ కార్యకర్తలు, నాయకులు, ముఖ్య నేతల సమక్షంలో సొసైటీ కార్యాల యంలో భీమవరం సొసైటీ చైర్మెన్‌గా పదవీబాధ్యతలు చేపట్టారు. ఈకార్యక్రమంలో మర్రిపాడు ఎంపిపి గంగవరపు లక్ష్మిశ్రీనివాసులునాయుడు, జెసిఎస్ మండల కన్వీనర్ సిద్ధంరెడ్డి మోహన్‌రెడ్డి, కన్వీనర్ బొర్రా వెంకటసుబ్బారెడ్డి, వైసిపి నాయకులు ముట్టుకుంద లక్ష్మిరెడ్డి, ఏపిలగుంట ఎంపిటిసి సభ్యులు హజరత్‌రెడ్డి, కె.కొండారెడ్డి, దుద్దుగుంట జయరామిరెడ్డి, గంగినేని బాబు, ఒంగోలు శ్రీనివాసులురెడ్డి, సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు , వైసిపి ముఖ్య నేతలు , నాయకులు, కార్యకర్తలు, రైతులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మోటార్‌సైకిల్ అదుపుతప్పి సెక్యూరిటీ గార్డు మృతి



**కావలి రూరల్, మే 1 ప్రభాతవార్త:** మోటార్‌సైకిల్ అదుపుతప్పి సెక్యూరిటీ గార్డు కుందుర్తి ప్రభాకర్(47) అక్కడికక్కడే మృతి చెందాడు.కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు వివరాలు ఇలా వున్నాయి. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం సీతారామపురం గ్రామానికి చెందిన సెక్యూరిటీ గార్డు కుందుర్తి ప్రభాకర్ గత 15 సంవత్సరాల నుండి కావలి పట్టణం పాతవూరులో కాపురం వుంటున్నాడు. రామాయపట్నం పోర్టులో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఆదివారం డ్యూటీకి వెళ్లాడు. సోమవారం భార్యకు ఫోన్ చేసి వస్తున్నట్లు ఫోన్‌లో చెప్పాడు. మృతుడు తన అల్లుడు మోటార్‌సైకిల్‌పై వస్తుండగా కావలి మండలం నందెమ్మపురం గ్రామ సమీపాన వచ్చేసరికి అదుపుతప్పడంతో ప్రభాకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. కావలి రూరల్ ఎస్‌ఐ వెంకట్రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రగతి ఛారిటీస్‌కు 3లక్షల విరాళం అందించిన వేమిరెడ్డి దంపతులు



**నెల్లూరు సిటీ,మే1,ప్రభాతవార్త:** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తమ సతీమణి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి నెల్లూరులోని ప్రగతి ఛారిటీస్‌వారికి సోమవారం 3లక్షల రూపాయల చెక్కును తన కార్యాలయంలో విరాళంగా అందజేశారు.మానసిక,అంగవైకల్యంతో బాధపడుతున్న పిల్లలకు చేయూతను అందించేందుకు ఈ మొత్తాన్ని అందజేయడం జరిగిందన్నారు.గత 16సంవత్సరాలుగాత్రపి యేటా చేస్తునటువంటి కార్యక్రమం తమకు చాలా సంతోషాన్ని కలిగిస్తుందన్నారు.

## రెండవ రోజు వేదగిరి లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహోత్సవాలు



నెల్లూరు,మే1,ప్రభాతవార్త శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా రూరల్ మండలం నరసింహకొండలో వేంచేసియున్న శ్రీ వేదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో ఏప్రిల్ 30వ తేదీన ప్రారంభమైన వార్షిక బ్రహోత్సవాలలో భాగంగా రెండవరోజు ఉదయం హోమం,చప్పర ఉత్సవం,ధ్వజారోహణ కార్యక్రమాలు ప్రధాన అర్చకులు భాస్కరాచార్యులు ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య వైభవంగా జరిగాయి.ఉభయ కర్తలుగా కీ.శే.ప్రత్తి రమేష్‌బాబుగారి జ్ఞాపకార్థం వారి మనమళ్లు కుటుంబసభ్యులు శ్రీ సోమిశెట్టి వెంకట



సుబ్బయ్య,రాత్రిశేష వాహనసేవకువేమిరెడ్డి హంసకుమార్‌రెడ్డి కుటుంబసభ్యులు వ్యవహరించగా పైపూజా కార్యక్రమాలలో ఆలయచైర్మన్ వేమిరెడ్డిసురేంద్రరెడ్డి కార్యనిర్వాణాధికారి గిరికృష్ణ,ధర్మకర్త మండలి సభ్యులు అల్లూరు దినేష్‌కుమార్,నెట్టం రఘురామయ్య,పామూరు మల్లికార్జునరెడ్డి,రాపురు అంజయ్య,మడపాకుల జయమ్మ,సుంకర మస్తానమ్మ,వినుకోటి ప్రసన్న లక్ష్మీ,ఇండ్ల లక్ష్మమ్మ,అర్చక సిబ్బంది,ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.డిజడ్‌డ్యాన్స్ నాట్యమండలి వారి గయోపాఖ్యానం యుద్ధఘట్టం భక్తులకు ఆలరించాయి.అధిక సంఖ్యలో మహిళలు కొడిముద్దలు స్వీకరించారు.

## వలేటివారిపాలెంలో ఘనంగా మేడే వేడుకలు



వలేటివారిపాలెం మే 1, ప్రభాతవార్త అనేకమంది శ్రామికుల పోరాటపలితమే నేడు కార్మికులు అనుభవిస్తున్న అరకొర హక్కులు అని సీపీఎం సీనియర్ నేత ముప్పరాజు కోటయ్య అన్నారు. సోమవారం మండల సీఐటీయూ ఆధ్వర్యంలో మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.చికాగో నగరంలో అసంఘటిత కార్మికలుంతా రక్తాన్ని చిందించి పోరాడి రోజుకు 8గంటల పనిదినాన్ని సాధించుకున్న ఉద్యమపోరాటాని ఆయన వివరించారు.అయితే మోడీ ప్రభుత్వం ఆ పనిగంటలు పెంచి కార్మికులు రక్తమాంసాలను భక్షిస్తున్నట్లు ఆరోపించారు.ప్రభుత్వ రంగసంస్థలను ప్రవేటురంగానికి అప్పగించి కార్మికుల హక్కులను కాలరాస్తున్నట్లు తెలిపారు. ప్రధాని మోడీకి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. రైతు నేత మాదాల రమణయ్య, సీఐటీయూ నేత జీవీబీ కుమార్‌లు మాట్లాడుతూ శ్రమ దోపిడి చేస్తున్న ప్రభుత్వ దమనకాండను ప్రతి ఒక్కరూ నిరసించాలన్నారు.నిత్యావసర సరులకులతోపాటు కనీస అవసరాలపై అధిక ధరలను వసూలు చేస్తూ ప్రజలను పీల్చిపిప్పి చేస్తున్నట్లు వివరించారు.అదే విధంగా స్థానిక సమస్యలను సకాలంలో పరిష్కరించడంలో స్థానిక అధికారులు, పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తెలిపారు. పలు భూ పసమస్యలుపరిష్కారనిమిత్తం అనేక పర్యాయాలు వినతిపత్రాలు అందచేసినా రెవిన్యూ అధికారులు దాటవేయడం సిగ్గుచేటన్నారు. తొలుత మండల నేత సాధుచెన్నకేశవులు,మహిళానేత సరస్వతి జెండాలను ఆవిష్కరించారు.అనంతరం రెవిన్యూ కాంప్లెక్స్‌నుంచి పంచాయతీ ఆఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు.తదుపరి జరిగన సభకు జక్రయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో పి.బాస్కరరావు, గుండ్లతోటి మాధవమూర్తి చంద్రకుమారి, పి.వి రామారావు, పివిరామారావు,జాన్ డీఎం రాయుడు, జయలక్ష్మి, రవికుమార్ తదదితరులు పాల్గొన్నారు.

## రంగుమారిన శనగలు, మిర్చి కొనకుంటే ఈనెల5దర్నా చేస్తాం.



కలిగిరి, మే1, ప్రభాతవార్త, రైతులు పండించిన వలగలు, మిర్చి పంటలు ఆకాల వర్షాలకు తడిసినా ప్రభుత్వం వాటిని కొనుగోలు చేనందు ఈనెల 5వ తేదీ కలిగిరి మండల తాసిల్దారు కార్యాలయం ఎదుట దర్నా నిర్వహించడం జరుగుతుందని బారతీయ జనతాపార్టీ ఉదయగిరి నియోజకవర్గ నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈసందర్బంగా జరిగిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూకలిగిరి, కొండాపురం మండలాలపరిదిలో రైతులు2050 ఉకరాల్లో శనగ, మిర్చిపంటలు 10,250 క్వింటాళ్లు పండించడం జరిగిందన్నారు. ఆరంతకాలం పండించితీరా పంటకోసే సమయంలో అకాలవర్షంవచ్చి మిర్చి, శనగలు తడిపోయాయాన్నారు. అయినాకొనుగోలుకు మార్కెట్‌కి తరలించిన రైతులకు అక్కడిఅధికారులు తడిసిన పంట కొనేదిలేదని తెగ చెప్పేశారన్నారు. ఇదేఅదును చూసుకున్న దళారులు అతితక్కువ ధరలకే కొనుగోలు చేస్తామంటున్నారు.ఇలా అమ్మితే రైతు నష్టపోయి ఆత్మహత్యలు చేసుకునే ఇబ్బందులు ఉన్నాయన్నారు. ప్రభుత్వం మంచి మనస్సు చేసుకొని తడిసిన పంటలు కొనేవిదంగా అధికారులుకు తెలపాలన్నారు. లేని పక్షంలో బిజెపి రైతుల పక్షాన నిబడి 5న దర్నాకార్యక్రమం చేయడం జరుగుతందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సబ్యులు నందనవనం ప్రభాకర్‌రావు,నియోజకసమన్వయ కర్త కె. రంగారావు,కలిగిరి మండల అధ్యక్షులుకల్లూరి చంద్రమౌళి,వనిపెంట చంద్రమోహన్,లక్ష్మీనారాయణ,మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సిపియం కార్యాలయంలో మేడే వేడుకలు



**బిట్రగుంట, మే 1 ప్రభాతవార్త:** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీలోని ఇబ్రహీంపేట సిపియం కార్యాలయంలో సోమవారం మేడే దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల సిపియం కన్వీనర్ తుమ్మల వెంకయ్య ఆధ్వర్యంలో పతాకాన్ని ఎగురవేసి వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తూ ప్రైవేటీకరణ చేపడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సిపియం నేతలు పాల్గొన్నారు.

## సంగంలో మేడే సంబరాలు



**సంగం మే 1 ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా మండలకేంద్రమైన సంగంలో బంగ్లాసెంటర్,విద్యుత్ ఉపకేంద్రం,బస్టాండ్ సెంటర్‌లలో సిఐటియు జెండా ఆవిష్కరించారు. అనంతరం జెండా ఆవిష్కరణలో పాల్గొన్న సిఐటియు నాయకులు, సిపిఎం కార్యకర్తలు ప్రపంచ కార్మికదినత్సవం మేడు వర్ధిల్లాలి అంటు నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు దుగ్గిరాల సూరిబాబు సిఐటియు మండల కార్యదర్శి అన్నెం సురేష్, పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా జంగాలదొరువు, కొరిమెర్ల, మర్రిపాడు,దువ్వూరు, అన్నారెడ్డిపాళెం గ్రామాలలో జెండా ఆవిష్కరణలు నిర్వహించారు.

## బోగోలులో చలివేంద్రం ప్రారంభం



**బిట్రగుంట, మే 1 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన బోగోలు అంబేద్కర్ విగ్రహం వద్ద మేడేని పురస్కరించుకొని చలివేంద్రాన్ని ప్రారంభించారు.చిరుతోటి కొండయ్య, రాజమ్మల జ్ఞాపకార్ధం వారి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని విశ్వనాధరావుపేట సర్పంచ్ గండూరు మంజుల, ప్రభుత్వ ఆయుర్వేద వైద్యాధికారి డాక్టర్ కె.చంద్రశేఖర్‌లు ప్రారంభించారు.ఈ కార్యక్రమం జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ వార్డు సభ్యుడు బొందు నిర్మల్‌కుమార్, వైసిపి నేత గండూరు శ్రీనివాసులు, మానవ హక్కుల పరిరక్షణ ప్రకాశం జిల్లా అధ్యక్షులు దాసరి సునీల్, మండల శాఖ అధ్యక్షులు నూరుద్దీన్, సృజన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బుచ్చిలో ఘనంగా మేడే వేడుకలు



**బుచ్చి మే 1 ప్రభాతవార్త:** ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే సందర్భంగా బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో సిపిఎం నాయకులు,సిఐటియు నాయకులు,సిపిఎం కార్యకర్తలు ప్రపంచ కార్మికదినోత్సవం మేడే వర్ధిల్లాలి అంటు నినాదాలు చేస్తు మేడే వేడుకలు నిర్వహించారు.బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద సిఐటియునాయకులు జెండా ఆవిష్కరణ చేశారు.పెనుబల్లి,దామరమడుగు,మినగల్లు తదితర గ్రామాలలో ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన మేడేని ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు ముత్యాల గురునాధం,సిఐటియు నాయకులు చల్లకొలుసుమల్లికార్జున,జానీభాషా, గండవరపు శ్రీనివాసులు,పలువురు సిపిఎం నాయకులు,కార ్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.బస్టాండ్ సెంటర్‌లో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేశారు.

## నిరుపేదలకు అన్నదానం చేసిన సంయుక్త సేవా సంస్థ



**కావలి రూరల్, మే 1 ప్రభాతవార్త:** సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి పట్టణానికి చెందిన పురిణి మల్లికార్జున, మహేష్‌ల తండ్రి స్వర్గీయ పురిణి రమణయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా సోమవార కావలి సమీపంలోని బుడమగుంట గిరిజన ప్రాంతంలో వున్న నిరుపేదలకు చికెన్ బిర్యానీ,స్వీట్స్‌తో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ దాతలు వారి తండ్రి జ్ఞాపకార్ధం పేదల ఆకలి తీర్చడం సంతోషంగా వుందని తెలిపారు.

## కార్మిక హక్కుల లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి




**సైదాపురం మే 1 ప్రభాతవార్త:** కారి ్మకుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా గౌరవాధ్యక్షులు డిపి పోలయ్య కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. సైదాపురంలోని స్థానిక ఆరోగ్యకేంద్రం పరిధిలో మేడే సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా కమిటి ఆధ్వర్యంలో డివిజన్ కార్యదర్శి చెంగలరావు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలయ్య మాట్లాడుతు చీకాగో కార్మికులు రక్తతర్పణాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు ,బడా పారిశ్రామిక వేత్తలకు అణుగుణంగా 4 లేబల్ కోడ్‌లను తీసుకొని వచ్చి కార్మిక హక్కులను కాల రాస్తుందని అన్నారు.అదే విధంగా రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ప్రవేటీకారణ చేసే ఆలోచనతో పాలన సాగిస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, వెంకటరమణయ్య, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం తగదు



**కోవూరు, మే1 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేయడంలో గల ముఖ్య ఉద్దేశాన్ని ప్రతి ఉదోనయగి పూర్తిస్థాయిలో అవగాహన చేసుకుని ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా దృష్టి పెట్టాలని కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. కోవూరు పంచాయతీ పరిధిలోని గ్రామ సచివలయంను సోమవారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ . ప్రతి కార్యాలయంలో ఇన్‌స్పెక్షన్ రిజిస్టర్ తప్పనిసరిగా ఉండాలన్నారు.. స్పందనలో వచ్చే అర్జీలకు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలన్నారు. సచివాలయం ఉద్యోగులు వారికి కేటాయించిన విధులు బాధ్యతలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు ఈ సందర్భంగా ఆమె సచివాలయ ఉద్యోగులకు పలు సూచనలు చేశారు.

## వీధి కుక్కలను నివారించండి

**నెల్లూరు మే 1, ప్రభాతవార్త–వైద్యం:** నగరంలో స్వైర విహారం చేస్తున్న వీధి కుక్కలను వారం రోజుల్లో నివారించాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని తెలుగుదేశం పార్టీ మాజీ కార్పొరేటర్ ఉచ్చి.భువనేశ్వర్‌ప్రసాద్ సోమవారం ఒ ప్రకటనలో పేర్కొన్నారు. నగరంలో కుక్కలు ఎక్కువై ప్రతిరోజు పాదచారులు, స్కూటరిస్టులు, స్కూలుకు వెళ్ళే పిల్లలపై దాడి చేస్తున్నాయన్నారు. ప్రధానంగా బాలాజీనగర్, ఏసీనగర్ తదితరు తూర్పు ప్రాంతాల్లో రోజుకు నలుగురైదుగురుని కుక్కలు కరుస్తున్నాయన్నారు. నేడు పద్మావతి నగర్‌లోని పుట్ట వద్ద కుక్క ముగ్గురుని కరిచిందన్నారు. వాళ్ళు వ్యాక్సిన్ కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పోగా అక్కడ వ్యాక్సిన్ అందుబాటులో లేదన్నారు. గతంలో ఇటువంటి పరిస్థితి లేదని, ఈ కుక్కల వల్ల ప్రజలు రాబిస్ వ్యాధి బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. తక్షణమే మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకుని కుక్కలను నివారించాలని ఆయన డిమాండ్ చేశాడు.

## ఈ రాష్ట్రంలో జగనాసుర అంతం తథ్యం !
## జగన్ పది తలల బొమ్మను ధ్వంసం !!



**కావలి, మే 1 ప్రభాతవార్త:** ఈ రాష్ట్రంలో సియం జగనాసుర అంతం తథ్యమని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హెచ్చరికలు చేశారు. కావలి టిడిపి కార్యాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో జగన్ పది తలలతో వున్న బొమ్మను చూపుతూ జగనాసుర అవినీతి, నేరచరిత్రలోని ఒక్కొక్క అంశాన్ని చదువుతూ ఒక్కొక్క తల చించివేస్తూ రోడ్డుపై పడేశారు. పోలీస్ బలగాల పహారా మధ్య మాలేపాటి మాట్లాడారు. జగనాసుర చరిత్రలో మొదటిగా సొంత బాబాయ్‌ని హత్య చేసిన ఘనత ఈ జగన్‌దేనన్నారు. సిగ్గు లేకుండా తన తండ్రి మరణాన్ని వాడుకొని ఓదార్పు అన్న పేరుతో 2014 ఎన్నికల ముందు రాజకీయంగా ఎదగాలని కుట్రలు పన్నారన్నారు. 2019 ఎన్నికలు వచ్చే సరికి సొంత బాబాయ్ వివేకాను హతమార్చి తన సంకల్ప యాత్రకు నాంది పలికి శవ రాజకీయాలలో వున్న నేర్పుని మరోసారి బయటపెట్టాడన్నారు. తన స్వార్ధ స్వప్రయోజనాల కోసం కుటుంబాన్ని సైతం బలిచేశాడన్నారు. ల్యాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా, మైనింగ్ మాఫియా లాంటి ఇండియాలో జరిగే అన్ని మాఫియాల్లో తలదూర్చిన జగనాసురుడుని రాష్ట్ర ప్రజలు ఎందుకు క్షమిస్తారన్నారు. కోట్లాది రూపాయలకు పైగా మద్యాన్ని విక్రయించి జగన్ జేబు నింపుకుంటున్నాడన్నారు. మద్యపాన నిషేధం మాటిచ్చి తప్పారన్నారు. అంతేకాకుండా అడ్డుఅదుపు లేని అడ్డగోలు ధరలకు రాష్ట్రంలో మద్యం క్రయవిక్రయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కల్తీ మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారిల కారణంగా నేడు రాష్ట్రంలో నేరాలు, హత్యలు గణనీయంగా పెరిగాయని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి వ్యవసాయ కుటుంబాన్ని చిన్నాభిన్నం చేసి రైతు వ్యతిరేకిగా జగన్ ముద్ర వేసుకున్నాడని దుయ్యబట్టారు. చంద్రబాబు, లోకేష్‌లను విమర్శిస్తే ఊరుకోం...తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మాజీ మంత్రి నారా లోకేష్‌ల గురించి పొద్దస్తమానం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి విమర్శలు చేస్తున్నారని ఇక ఊరుకునేది లేదని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతిగడించిన చంద్రబాబును విమర్శించే స్థాయి ఈ ఎమ్మెల్యేకు లేదన్నారు. నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని ఎమ్మెల్యేకు హితవు పలికారు. ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోయిన తర్వాత అమరావతి రూపశిల్పిగా చంద్రబాబు ప్రపంచ వ్యాప్తంగా గుర్తుండిపోయారన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో చుక్కల భూముల సమస్య వంద సంవత్సరాల నుంచి వుందని ఈ సమస్య ఇప్పటిది కాదన్నారు. విమర్శించే ముందు వాస్తవాలు తెలుసుకోవాలని ఎమ్మెల్యేకు హెచ్చరికలు చేశారు. పది సంవత్సరాలు ఎమ్మెల్యేగా వున్న ఈ ప్రతాప్‌రెడ్డికి చుక్కల భూములు సమస్యలు పరిష్కరించే అర్హత వున్నప్పటికీ ఎందుకు మౌనంగా వున్నారో ప్రజలకు తెలపాలన్నారు. కావలి నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్దం...కావలి నియోజకవర్గంలో తెలుగుదేశం పాలనలో అభివృద్ధి జరిగిందా, వైసిపి పాలనలో ఏమి అభివృద్ధి చేశారో చర్చకు సిద్ధం కావాలని మాలేపాటి సవాల్ విసిరారు. కావలి ఎమ్మెల్యేకు ఏ మాత్రం ధైర్యం వుంటే తన సవాల్‌ను స్వీకరించాలన్నారు. లిక్కర్ కేసులో తప్పించుకునేందుకు చంద్రబాబునాయుడు చుట్టు, మా నారాయణ చుట్టు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి తిరగలేదా,ప్రాధేయపడలేదా దమ్ముంటే చెప్పాలని సవాల్ విసిరారు. రాష్ట్రంలో సియం జగన్ దోపిడీ, కావలి నియోజకవర్గంలో ప్రతాప్‌కుమార్‌రెడ్డి దోపిడీ ప్రజలకు తెలుసునన్నారు. రానున్న ఎన్నికలలో నువ్వా, నేనా తాడోపేడో తేల్చుకుందామని భయపడేది లేదని మాలేపాటి తనదైన శైలిలో సవాల్ విసిరారు. కావలి నియోజకవర్గంలో నీ అవినీతి బాగోతం, దోపిడీల చిట్టా సిద్ధం చేస్తున్నామని ప్రజల ముందు వుంచి నీ నిజస్వరూపం బట్టబయలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు మన్నవ రవిచంద్ర, ఏగూరు చంద్రశేఖర్, గుత్తికొండ కిషోర్‌బాబు, షేక్ మస్తాన్, దేవకుమార్ మాదిగ, కుందుర్తి కిరణ్‌కుమార్, టిడిపి నేతలు, మహిళా నేతలు పాల్గొన్నారు. జగన్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తారన్న భావనతో పోలీసులు కార్యాలయం వద్ద బందోబస్తు నిర్వహించారు.

## మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి సూచనల మేరకు మజ్జిగ చలివేంద్రం




**ముత్తుకూరు,మే1,ప్రభాతవార్త:** మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్‌రెడ్డి వేసవితాపాలు దృష్టిలో పెట్టుకుని ముత్తుకూరు బస్టాండ్ సెంటర్లో మజ్జిగచలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.సోమవారం ముత్తుకూరు మండలంలోని వైసీపీ ట్రేడ్ యూనియన్ జెండాను ఆయన ఆవిష్కరించారు.ముందుగా కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం పేదల సంక్షేమానికి ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు.అదేవిధంగా సర్వేపల్లి నియోజకవర్గంలో ఎక్కడ పర్యటించినా సిమెంట్ రోడ్లు,డ్రైన్లు,వీధిలైట్లు ప్రజాసమస్యలు తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు.వేసవి తాపంతో ప్రతి ఒక్కరూ ఇబ్బంది పడుతున్నారని అలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు సర్వేపల్లి నియోజకవర్గంలో అక్కడక్కడా చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలోసచివాలయ కన్వీనర్లు నెల్లూరు శివప్రసాద్,మండల ఎంపీపీ గుండవరం సుగుణ,నాయకులు కాకుటూరు,జిల్లా ట్రేడ్ యూనియన్ నాయకులు నడవడి ముత్యంగౌడ్,సర్పంచ్ లక్ష్మీ,ఎంపీటీసీ అక్కయ్యగారి వెంకటేశ్వర్లు,నవీదు కృష్ణపట్నం ఉపసర్పంచ్ రాగాల వెంకటేశ్వర్లు,శ్రీధర్‌రెడ్డి,గండవరం సూరి,సాయి, సుబ్బరాయుడు ,సుబ్రహ్మణ్యం,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మేడే వేడుకలు



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో సోమవారం మేడే దినాన్ని పురస్కరించుకుని మండలంలోని అన్ని ప్రాంతాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని అన్ని ప్రధాన కూడళ్లలో తోరణాలతో కలకలలాడాయి. స్థానిక బజార్ సెంటర్, మైథిలి సెంటర్ తదతర ప్రాంతాల్లో జెండా ఆవిష్కరించారు. అనంతరం సీపీఎం నాయకుడు శేషయ్య మాట్లాడుతూఅమరవీరుల ఆశయాలను సాధిస్తామని ఈసందర్భ:గా ఆయన పేర్కొన్నారు. ప్రపంచ కార్మికులంతా ఏకం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నేతలు మల్లికార్జున్‌రెడ్డి, పెద్దబ్బయ్య, అఫ్రోజ్, మణి , సత్తార్, సర్థార్, ఎస్‌కే బాబు, శంకరయ్య, ప్రభాకర్, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఉన్నారు.

## లత థియేటర్ సెంటర్‌లో మేడే జెండా పండుగలు



**కావలి, మే 1 ప్రభాతవార్త:** మేడే సందర్భాన్ని పురస్కరించుకొని కావలి లత థియేటర్ ఎదురుగా భవన నిర్మాణ కార్మిక సంఘం బాధ్యుడు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం మేడే జెండాను ఎగురవేసి సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ సంఘం బాధ్యులు కృష్ణారెడ్డి, శిల్పి వెంకటేశ్వర్లు, అల్లిసాహెబ్, కాలేషా, లక్ష్మీరావు, ఉద్దంటి శ్రీనివాసులు, పురిమి కోదండం, కొండయ్య, మల్లికార్జున, నరహరి బాబు, నరహరి సుబ్బారావు, ప్రముఖ న్యాయవాది పోట్లూరి శ్రీనివాసులు, వైసిపి నేతలు కనమర్లపూడి వెంకట నారాయణ, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, మాజీ కౌన్సిలర్ వల్లపు పద్మ, లోక్‌సత్తా మాలకొండారెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## జిఎంకె ట్రస్టు ఆర్థిక సహాయం



**ఉదయగిరి మే 1 ప్రభాతవార్త:** ఉదయగిరి మండలం గండిపాలెం గ్రామానికి చెందిన బిల్లుపాటి సుబ్బయ్య సోదరుడు వెంకటేశ్వర్లు తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. వారి కుటుంబం పేదరికాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామానికి చెందిన జిఎంకె ట్రస్టు అదినేత మండల ఉపాధ్యాక్షులు గుంటుపల్లి మాలకొండయ్య చౌదరి ,మాజీ ఎంపిటిసి పాముల రమణయ్య చెరొక పదివేల రూపాయాలు వంతున ,బొందికాళ్ళ సుధాకర్ 6 వేల రూపాయాలు , యాదవ్ కుటుంబీకులు 20 వేలు మొత్తం 46 వేల రూపాయాలు మృతుని సోదరుడు సుబ్బయ్యకు జిఎంకె ట్రస్టు ప్రతినిధులు బి వెంకటేశ్వర్లు వారికి అందజేశారు.ఈకార్యక్రమంలో గ్రామానికి చెందిన గెట్టుబోయిన వెంకటేశ్వర్లు,దాసరిపల్లి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆమ్ ఆద్మి పర్టీలో చేరిన నెల్లూరు నరసయ్య



**నెల్లూరుటౌన్,మే1,ప్రభాతవార్త:**లోక్‌సత్త సీనియర్‌నాయకులు రైతుసంఘ నాయకులు నెల్లూరు నరసయ్య సోమవారంనాడు జిల్లా కేంద్రమైన నెల్లూరులోని ఆమ్ ఆద్మీపార్టీ కార్యాలంలో పార్టీలోచేసి సభ్యత్వాన్ని పొందారు.ఆమ్‌ఆద్మీపార్టీ జిల్లా అధ్యక్షులు గ్రంకొండ సర్దార్,జిల్లా ఉపాధ్యక్షులు షేక్ ఉస్మాన్,జిల్లా మహిళావిభాగంఅధ్యక్షురాలు జయమ్మ సమక్షంలో నరసయ్య పార్టీలో చేరగ పార్టీనాయకులు ఆమ్ ఆద్మీ పార్టీ కండువాను వేసి నరసయ్యకు ఘనస్వాగతం పలికారు.నరసయ్య గత2019ఎన్నికల్లో కోవూరునియోజకవర్గ అభ్యర్థిగ పోటీచేసివున్నారు.జిల్లాలో రైతుసమస్యలను పరిష్కరించడంలో తనదైన శైలిలో నిరంతర పోరాటంచేస్తు రైతువర్గాల్లో మంచి గుర్తింపువుంది.ఈసందర్భంగ ఆమ్ ఆద్మీపార్టీ నాయకులు మాట్లాడుతు నరసయ్య తమపార్టీలో చేరినందున పార్టీ మరింత బలం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.అలాగే నరసయ్య మాట్లాడుతు తనపై నమ్మకంవుంచి పార్టీలో స్వాగతం పలికినందుకు నాయకులకు కృతగ్నతలు తెలియ జేశాడు.పార్టీ అదిస్టానం తనకు అప్పగించే ఎలాంటి భాద్యతలనైనా చిత్తసుద్దితో పనిచేసి పార్టీ బలోపేతానికి శక్తివంచనలేకుండ కృషిచేస్తామన్నారు.

## వైభవంగా పల్లకి సేవ

**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ పార్వతి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం ప్రాత:కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు వ్వినాధం సుబ్బరామయ్య అభిషేక పూజలను సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బి. సురేష్, ధర్మకర్తలు పి. మోహన్, ఏ. హనుమారెడ్డి, రుత్వికులు, మురళీ స్వామి, భక్తులు ఉన్నారు.

## వింజమూరులో ఘనంగా మేడే ఉత్సవాలు



**వింజమూరు,మే1ప్రభాతవార్త:**వింజమూరు పాతబస్టాండు సెంటర్‌లో మేడే ఉత్సవాలను సిఐటియు మండల అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బస్టాండు సెంటర్‌లో సిఐటియు జెండాను ముందుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కార్మికుల కోసం అశువులుబాసి రక్తం చిందించిన అమరవీరుల త్యాగాలను గుర్తుచేసుకుంటూ ఈ మేడేను జరుపుకుంటామన్నారు . కార్మికలోకం కోసం ఎన్ని చట్టాలు చేసినా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. శ్రమదోపిడీ అలాగే ఉందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా, జెండాలు, అజెండాలు మారుతున్నా శ్రమదోపిడి మిగులుతుందన్నారు. కాయకష్టం చేసి చమట చుక్కలను చిందించే కార్మికుల్లో రానురాను పోరాడే శక్తి నశిస్తుందన్నారు. చట్టాలు ఎన్ని ఉన్నా కార్మికుల గడపవద్దకు చేరడం లేదన్నారు. ఇకనైనా ప్రభుత్వ పాలకులు చట్టాలను ఖచ్చితంగా అమలు చేసి కార్మికలోకాన్ని ఆదుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు జి.కామాక్షయ్య, సి.హెచ్.చెంచలబాబు, తిరుపాలు , ఉపాధ్యాయులు, కార్మికులు పాల్గొన్నారు.

## గుబ్బా రామయ్యపేరుతో దశదానాలు,అన్నదానాలు



**బుచ్చి మే 1 ప్రభాతవార్త** దివంగత వ్యాపార వేత్త గుబ్బా రామయ్యపేరుతో ఆయన కుమారులు దశదానాలు చేశారు. ఆయన ఉత్తరక్రియలు పురస్కరించుకొని పెద్దఎత్తున అన్నదానం చేశారు. ఆయన సతీమణి గుబ్బా లక్ష్మీ నరసమ్మ కుమారులు గుబ్బామల్లికార్జున,నాగలక్ష్మీ,గుబ్బా వెంకటేశ్వర్లు,రమాదేవి,గుబా ్బ సురేష్,సుకృతలక్ష్మీ, గుబ్బా వెంకట లక్ష్మీనారాయణ,మోహిని ,బ్రాహ్మణులకు దశదానాలు చేశారు.సిద్దీపురంకి చెందిన బ్రాహ్మ ణుడుకి గోధానం,భూదానం,బంగారుధానం, వెండిదానం,గుడుముధానం,తిలధానం, ఉప్పు ,వస్త్రదానం,నెయ్యి దానం చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు తమ తండ్రి గుబ్బారామయ్య



తమను ఎంతో ప్రయెజికులను చేశారని జన్మజన్మలకు ఆయనను మరువలేమని అన్నారు.ఈకార్యక్రమంలో భాగంగా ఇస్కాన్ టెంపుల్ మహారాజ్‌జి తమ శిష్యబృందంతో కృష్ణ గీతాలు ఆలపించారు. ముంబాయి రహదారిలో గుబ్బా రామయ్యపేరు మీద పెద్దఎత్తున అన్నదానం చేశా రు.ఈకార్యక్రమంలో కుమార్తెలు,అల్లుళ్ళు గాదంశెట్టి శ్రీనివాసులు,పద్మ (తిరిపాలమ్మ),సొల్లేటి కోటేశ్వ రరావు,ధనలక్ష్మీ మనుమలు,మనమరాండ్లు,ముదిమనుమలు, గ్రామంలోని పలువురు ప్రముఖులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.

## కార్మికుల హక్కుల సాధనకు ప్రతి ఒక్కరు పోరాడాలి



**కావలి రూరల్, మే 1 ప్రభాతవార్త** కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల ప్రజలు తమతమ హక్కుల కోసం పోరాడి సాధించుకోవాలని ప్రముఖ సర్జన్, కావలి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎన్.ప్రభాకర్‌నాయుడు తెలిపారు. కావలిలోని డాక్టర్ గుండెమడుగుల దేవదానం మెమోరియల్ వైద్యశాలలో సోమవారం డాక్టర్ నాయుడు ఆధ్వర్యంలో ప్రపంచ కార్మిక దినోత్సవం మేడేని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మానవ శ్రమశక్తి విలువను సగర్వంగా చాటుతున్న ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు జరుపుకోవడం గర్వించదగ్గ విషయమన్నారు. కార్మిక సోదరులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్.కె.మస్తాన్, హాస్పటల్ పిఆర్వో అక్కిలిగుంట ఆనంద్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీవాసవీ మాత గ్రామోత్సవం



**బుచ్చి మే 1 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి జన్మ దినం పురస్కరించుకొని శనివారం రాత్రి శ్రీ వాసవీ మాత గ్రామోత్సవం కన్నుల పండుగగా నిర్వహించారు. అమ్మవారి ఆలయ వద్ద నుండి పురవీధులలో అమ్మవారి గ్రామోత్సవం కన్నుల పండుగగా సాగింది.పెద్దఎత్తు బాణాసంచిని కాలుస్తు ఆర్యవైశ్యులుశ్రీవాసవీమాత గ్రామో త్సవం కన్నులపండుగగా నిర్వహించారు .కార్యక్రమాలను ఆలయకమీటి వారు పర్య వేక్షించారు.

## యువత పెడదారిన పయనించవద్దు



**కోవూరు, మే 1 ప్రభాతవార్త :** రాత్రి వేళల్లో రహదారిపై మద్యం సేవించి వాహనాలు నడిపే వాహన చోదకులపై శాఖపరంగా కఠిన చర్యలు తప్పవనికోవూరు సీఐ రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సర్కిల్ కార్యాలయంలో సోమవారం ఆయన మాట్లాడుతూ ఇప్పటికే సర్కిల్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపేవారిపై ప్రత్యేక దృష్టిసారించి గుర్తించి వారిపై కేసులు కూడా నమోదు చేస్తున్నామన్నారు. మద్యం సేవించి రాత్రి వేళలో వాహనాలు నడిపితే అనేక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అదే విధంగా బహిరంగ ప్రదేశాల్లో దూమపానం చేసే వారిపై కూడా శాఖపరమైన చర్యలు తప్పవని ఆయన పేర్కొన్నారు. . గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు తిరుగుతుంటే అటువంటి వారి సమాచారాన్ని సమీపంలో ఉన్న పోలీస్‌స్టేసన్‌కు చేరవేయాలన్నారు

## టిడిపి హౌస్ మ్యాపింగ్ త్వరతిగతిన పూర్తి చేయాలి



**ఉదయగిరి మే 1 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని చెంచలబాబుయాదవ్ అతిధి గృహంలో చెంచల బాబు యాదవ్ నిర్వహించిన సమావేశానికి మాజీ శాసనసభ్యులు బొల్లినేని రామారావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఉదయగిరి మండలంలోని 17 పంచాయితీలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ నాయకులు క్లష్టర్లు ఈ సమావేశానికి హాజరైయ్యారు.వారినుద్దేశించి బొల్లినేని రామారావు మాట్లాడుతు ఏప్రిల్ 30 వ తేది లోపు చేయవలసిన తెలుగుదేశం పార్టీ హౌస్ మ్యాపింగ్ జాప ్యం జరగడం వల్ల అధిష్టానం అసంతృప్తిగా ఉందని అన్నారు.ఈవిధమైన కార్యక్రమాల వలన ప్రజలలో తెలుగుదేశం పార్టీకి గుర్తింపు తగ్గే అవకాశం ఉం దని ప్రతిపక్షాలు ఆవిధానాన్ని సొమ్ము చేసుకునే పరిస్దితి ఏర్పడుతుందని తెలిపారు. ఇకపైన బూత్ ఇన్ చార్జిలు,క్లష్టర్లతో కలిసి తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కాని హౌస్ మ్యాపింగ్‌కాని ఖచ్చితంగా పూర్తి చేయాలని ఆయా మండల కన్వీనర్లకు సూచించారు.ఉదయగిరి మండల కన్వీనర్ బయ్యన్న, సందానీ,ఓబుల్‌రెడ్డి, దు త్తలూరు మండల కన్వీనర్ వెంకటరత్నం,తెలుగుదేశం పార్టీనాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## విధుల పట్ల అంకిత భావం అవసరం

కోవూరు మే 1 ప్రభాతవార్త పూర్వ ప్రాధమిక విద్యార్డులకు విద్యనందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు వారివారి పరిధిలోని చిన్నారులకు ప్రభుత్వం అందించే బలవర్ధకమైన పోషకం అందించాలని సిడిపిఒ జ్యోతి తెలిపారు. కోవూరులోని ఐసిడిఎస్ ప్రాజక్టు కార్యలయంలో సోమవారం బుచ్చిరెడ్డిపాళెం ప్రాజక్టుకు సంబంధించిన 78 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు కోవూరు ఐసిడిఎస్ ప్రాజక్టులో విలీనమైయ్యారు.ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త వారికి కేటాయించిన విధులు బాద్యతలు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. విదుల పట్ల నిర్లక్ష్యం చూపితే సహించేది లేదన్నారు.ఈ సందర్బంగా ఎసిడిపిఒ జ్యోతి అంగన్‌వాడీ కార్యక్తలకు పలుసూచనలు చేశారు.ఈకార్యక్రమంలో బుచ్చి

## తారాస్థాయికి చేరిన జగన్‌మోహన్‌రెడ్డి అరాచకపాలన...బొల్లినేని



**జలదంకి,మే1,ప్రభాతవార్త**రాష్టంలో జగన్‌మోహన్‌రెడ్డి ఆరాచక పాలన తారాస్తాయికిచేరింది ఇక ఎంత మాత్రం ఆయనను ప్రజలు క్షమించే పరిస్థితిలేదు,సాగనం పేందుకు ఎపుడెపుడా అని ఆత్రుత కనపరస్తు న్నారు.ఈ తరుణంలో అందరం కలసికట్టుగ కృషిచేసి తెలుగుదేశంపార్టీ గెలుపునకు కృషిచేద్దామని ఉదయగిరి మాజీ శాసనసభ్యడు బొల్లినేని రామారావు పిలుపునిచ్చారు.సామవారం జలదంకి మండలం గోపనపాళెంలో రాష్ట్రానికి ఇదేంఖర్మ కార్యక్రమం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.తొలుత బొల్లినేని పార్టీనాయకుడు మాజీ ఎం.పి.టి.సి పొంకు మాల్యాద్రి నివాసానికివెళ్ళి పరామర్శించారు.ఇటీవల మాల్యాద్రి అనారోగ్యం బారీనపడ్డాడు.ఆరోగ్యపరిస్థితిని అడిగితెలుసుకున్నాడు.ఆరోగ్యంపట్ల జాగ్రత్తవహించాలని సూచించాడు,అలాగే పార్టీకార్యకర్త దేవరాల చలమయ్య,మరోనేత తమ్మినేని మాలకొండయ్య నివాసాలకుకూడా వెళ్ళి వారిరువురిని పరామర్శించాడు.వారుకూడా ఆనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్నారు.పార్టీనేత మాదిరెడ్డి సుబ్బారెడ్డి నివాసానికివెళ్ళి పంచాయతీలో పార్టీ స్తితిగతులను గూర్చి వాకబుచేశాడు.అనంతరం విలేఖర్ల సమావేవం ఏర్పాటుచేసి సి.ఎం పాలనపై ద్వజమెత్తాడు.నిన్న ఆదిరెడ్డి భవానీని ఒక ఎం.ఎల్.ఎనని కూడా చూడకుండ ఏదో చిట్‌ఫండ్‌లో అవకతవకలు జరిగాయని కనీసం నోటీసులు ఇవ్వంకుండ అరెస్టు చేయించాడని మండిపడ్డాడు.ఎన్నోఏళ్ళనుంచి పెద్దాయన రామోజీరావు వ్యాపారం చేసుకుంటుంటే కక్షకట్టి ఆయనపైకి సి.ఐ.డి.ని ఉసిగొల్పి రాక్షసానందం పొందుతున్నాడని విమర్శించాడు.అక్రమ సంపాదనతో సాక్షిమీడియాను ఏర్పాటుచేసి ప్రతిపక్షాలపై నిత్యం విషంకక్కుతు నాకు పేపర్‌లేదు,టి.వి లేదని పచ్చి అబద్దాలు పలుకుతున్నాడని ఎద్దేవచేశాడు.రాష్ట్రంలో మహిళలను అక్క,చెల్లెమ్మలంటు పలుకుతు సొంత అక్క చెల్లెళ్ళను ఇబ్బందులకు గురిచేస్తున్నాడని అన్నాడు.సొంత బాబయి వివేకానందరెడ్డిని దారుణంగ చంపించింది నువ్వేనని అది దేశమంతా తెలిసిపోయిందని ఆరోపించాడు.ఇవాళ విజయమ్మ కన్నీళ్ళు పెట్టుకున్న సందర్భాలు చూశామని అన్నారు.ఇలాంటి క్రూరమైన సి.ఎం రాష్ట్రాన్ని ఏలుతున్నాడంటే సిగ్గుపడాల్సిన పరిస్తితి వుందన్నారు.కోడికత్తి డ్రామ,బాబాయిహత్య చంద్రబాబునాయుడుమీద వేసిసెంటుమెంటుతో అదికారంలోకి వచ్చావన్నారు.మూడు రాజదానులని కల్లబొల్లి కబుర్లతో కాలం వెళ్ళబుచ్చుతున్నాడని బొల్లినేని మండిపడ్డాడు.ఇటువంటి అసమర్ద పాలనతో భ్రస్టుపట్టించాడని ఈసారి సెంటుమెంటులేదు మరేదిలేదరు కనుక ఇంటికి వెళ్ళడం ఖాయమని జోష్యం చెప్పాడు.అనంతరం జగనాసుర అవినీతి నేరస్తుడు అన్నప్రతులను పార్టీనాయకులతో కలసి ప్రదర్శించి దగ్దం చేశారు.కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు పులిగుంట మధురెడ్డి,సీనియర్‌నేత వంటేరుజమచంద్రారెడ్డి,పార్టీ ఉదయగిరి నియోజకవర్గ రైతు అధ్యక్షుడు పూనూరు భాస్కర్‌రెడ్డి,కంచర్ల వినోద్‌నాయుడు,తదితర నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెంచలస్వామి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

**రాపూరు మే 1 ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీపెనుశిల నరసింహస్వామి వారికి నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ కార ్యక్రమాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు.ఈ సందర్బంగా స్వామి వారి ఉద్యాన వనం నుండి ఆలయ చైర్మన్ సహాయ కార్యనిర్వహణా ధికారిప్ర ధానార్చకులు పుట్టమన్ను తీసుకొని వచ్చి స్వామి వారి ఆస్దాన మండపంలో అంకురార్పణ కార్యక్రమాన్ని వేద మంత్రాలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు.స్వామి వారికి అనుఘ్న,వేధశ్వస్తి,విశ్వే క్సేనారా ధన, పుణ్యాహవచనం, సేనాపతి ఉత్సవం నిర్వహించారు.ఈకార్యక్రమంలో ఆలయ చైర్మన్ చెన్ను తిరి పాల్‌రెడ్డి,ఇఒ కెజనార్దన్‌రెడ్డి, ప్రధానార్చకులు రామయ్యస్వామి,పెంచలయ్యస్వామి,శశిస్వామి తదిత రులున్నారు.

## పచ్చిరొట్ట ఎరువులు పంపిణి



**కలువాయి మే 1 ప్రభాతవార్త** మండలంలోని రైతు భరోసా కేంద్రాలలో పచ్చిరొట్ట ఎరువులను పంపిణి కార్యక్రమానికి కలువాయి జడ్‌పిటిసి బులగాకుల అనీల్‌కుమార్‌రెడ్డి ,మండల వ్యవసాయాధికారి వి ప్రతాప్ ఆద్వర్యంలో సోమవారం పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. వరిసాగు చేసిన ఆర్‌బికె పరిధిలో సుమారు 24 కి ్వంటాళ్ళు 6 ఆర్‌బికే కేంద్రాలలో పచ్చిరొట్ట ఎరువులు అందుబాటులో ఉంచడం జరిగిందని ఎఒ తెలిపారు. అదే విధంగా వైఎస్‌ఆర్ రైతు భరోసా ఫిర్యాదులకు ఈనెల 3 వ తేది చివరి తేది కావున సంబంధిత రైతులు వారి ఫిర్యాదులను గడువు లోపల సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో ఆధార్‌పాసు బుక్స్ జెరాక్స్ మొబైల్ నెంబర్‌తో సంప్రదించాలని ఎఒ తెలిపారు.ఈకార్య క్రమంలో స్దానిక ప్రజా ప్రతినిధులు,ఆర్‌బికె -3,చైర్మన్ మెంబర్లు,ఎఇఒ అనితా,వ్యవసాయశాఖ సిబ్బంది, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారంతో ఊటుకాలువ పునర్నిర్మాణం



చేజర్ల,మే1ప్రభాతవార్త: మండల కేంద్రమైన చేజర్ల చెరువునుంచి ఊటుకాలువ నిర్మాణానికి ఆత్మకూరు శాస నసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి చొరవతో చేపట్టనున్నట్లు మండల వైసిపి కన్వీనర్ తూమాటి విజ యభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. చేజర్ల చెరువులో నీరు వృథాగా వచ్చి పంట పొలాల్లో చేరడంతో మూడేళ్ళుగా చెరువుకింద పొలాన్ని బీడుగా మారిందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళామన్నారు. నీరులేక కొంతమంది పం టలు పండించుకోలేకుంటే నీరు ఎక్కువై పంటలు పండించుకోలేని స్థితి తమ గ్రామానికి ఏర్పడిందని ఎమ్మె ల్యే దృష్టికి తీసుకెళ్ళినట్లు తెలిపారు. కాలువ శిథిలావస్థకు చేరుకోవడం వలన చెరువునుంచి బయటకు వచ్చే వృథానీరు పొలాల్లోకి వెళుతుందని , ఊటుకాలువను పునర్నర్మాణం చేస్తే పంటలు పండించుకునే అవకాశం ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళగా ఆయన సానుకూలంగా స్పందించారన్నారు. బీడుగా మారిన పొలాలను , పూడిపోయిన ఊటుకాలువలను ఎమ్మెల్యే పరిశీలించారని త్వరలో ఊటుకాలువ పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే హామీ ఇచ్చారన్నారు. ఇది జరిగితే రైతులు తిరిగి పంటలు పండించుకోవచ్చని రైతుల తరుఫున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు భాస్కర్‌రెడ్డి తెలిపారు.

## కష్టజీవులు ఐక్యంగా ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాడాలి




**కావలి, మే 1 ప్రభాతవార్త** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలపై కష్టజీవులు ఐక్యంగా నిలబడి పోరాడాలని సిపియం నేతలు పిలుపునిచ్చారు. కావలి పట్టణంలో సిపియం, సిఐటియుల ఆధ్వర్యంలో సోమవారం వివిధ ప్రాంతాలలో మేడే వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. మేడే జెండాల్ని పట్టణంలోని వెంగళరావునగర్,శాంతినగర్, ఆర్టీసి బస్టాండ్, మున్సిపల్ కార్యాలయం ప్రాంతాలలో మేడే వేడుకలు నిర్వహించారు. పట్టణంలో ఎర్రజెండాల రెపరెపల మధ్య ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో సిపియం నేతలు బోగిశెట్టి వెంకటేశ్వర్లు, పి.సత్యనారాయణ, పసుపులేటి పెంచలయ్య, సిఐటియు నాయకులు కృష్ణమోహన్‌రావు, ఎస్.కె.రెహనాబేగం, ఎస్.వెంకయ్య, ఎస్.కె.అమీర్‌బాషా, సుబ్రమణ్యం, కె.చెన్నయ్య, పెంచల నరసింహం, కె.జాన్, తురక శీనయ్య, జి.మహేష్, జేమ్స్, ఎస్.ఆనందరావు, పి.పోలయ్య, తదితరులు పాల్గొని ఆయా కేంద్రాలలో మాట్లాడారు. కార్మికులు, కర్షకులు, అన్ని రంగాల ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగించాలన్నారు. హక్కులు కాపాడుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలపై విమర్శలు గుప్పించారు.

## స్పందన అర్జీదారులకు మజ్జిగ పంపిణీ



**కావలి, మే 1 ప్రభాతవార్త** కావలి ఆర్డీవో కార్యాలయంలో జరిగే స్పందన కార్యక్రమానికి వస్తున్న అర్జీదారులకు మజ్జిగ పంపిణీని చేపట్టామని కావలి ఆర్డీవో వి.కె.శీనానాయక్ తెలిపారు. సోమవారం కావలి రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని ఆర్డీవో ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు. ఇక నుంచి ప్రతి సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమానికి వచ్చే అర్జీదారులకు రెడ్‌క్రాస్ ద్వారా పంపిణీ జరుగుతుందన్నారు. రెడ్‌క్రాస్ రాష్ట్ర శాఖ సూచనల మేరకు అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాల వద్ద స్పందన అర్జీదారులకు మజ్జిగ కానీ భోజనం కానీ అల్పాహారం కానీ అందజేయడం జరుగుతుందన్నారు. ఈ సూచనల మేరకు రాష్ట్రంలోని మొదటి సారిగా డివిజన్ కేంద్రంలో కూడా ఈ కార్యక్రమాన్ని కావలిలో ప్రారంభించడం జరిగిందని తెలిపారు. వచ్చే వారం నుండి దూర ప్రాంతాల నుండి వచ్చే అర్జీదారులకు భోజన పొట్లాలను అందజేస్తామన్నారు. నేటి మజ్జిగ దాత ఓరుగంటి వెంకటేశ్వర్లను ఆర్డీవో అభినందించారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డాకారపు రవిప్రకాష్, సభ్యులు పి.కొండలరావు, కూరపాటి కృష్ణారెడ్డి, రెడ్‌క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువత బిక్షాటనకు జనసేన మద్దతు




**నెల్లూరు,మే1 ప్రభాతవార్త-విద్య** నెల్లూరు నగరంలోని ప్రధాన ప్రభత్వు వైద్యశాలలో ప్రసూతి వార్డులోగత సంవత్సరం రోజుల నుండి లిఫ్టులు పనిచేయ్యావ పోవటం, అధికారులు దానిని పట్టించుకోక పోవడాన్ని నిరసిస్తూ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల పరిరక్షణ సమితి ఆద్వర్యంలో నగరంలోని స్దానిక విఆర్‌సి సెంటర్‌లో నిర్వహించిన బి క్షాటనలో జనసేన పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి గనుకుల కిషోర్ పాల్గొని వారి మద్దతును ప్రకటించారు. ఈ సందర్భంగా గునుకుల మాట్లాడుతు ప్రభుత్వం పనిచేయకపోతే ప్రశ్నించే రోజులు పోయి దబాయించి పనిచేయించుకునే రోజులు వచ్చాయన్నారు. గత సంవత్సరం రోజులుగా జిల్లా ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలో లిఫ్టులు పనిచేయ్యడ గరి ్బనీ స్ర్తీలు, చిన్నారులు, వారి బందువులు నాని ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనిపై తాము ఇప్పటిచే అనేక మార్లు అధికారులను, ప్రభుత్వ పెద్దలను కలిసి వినతి పత్రాలు అందించినా ఫలితం లేకపోయిందన్నారు. నెల్లూరు నగరం నుండి ఎమ్మెల్యేగా ఎంపికై మూడు సంవత్సరాల పాటు మంత్రిగా అనిల్ కుమార్ యాదవ్ పనిచేసినా చేసింది శూన్యమన్నారు. ప్రభుత్వ వైఫల్యానికి నిలువెత్తు నిదర్శనం ఈ సంఘటలన అని దుయ్యబట్టారు. అధికారులు కూడా ఇ విషయాన్ని విస్మరించటం దారుణమని వెంటనే లిఫ్టులను రిపేరు చేయించాలని డిమాండ్ చేశారు. లేకుంటే బిక్షాటనలా రోజుకో నూతన నిరసనతో ప్రభుత్వాన్ని ఎండదగతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ప్రశాంత్‌గౌడ్, మౌనేష్, సురేంద్ర, రాహుల్ ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంపై ప్రజలకు అంచంచల విశ్వాసం



**కందుకూరు,మే1,ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై ప్రజలకు ప్రగాడ విశ్వాసం ఉందని శాసనసభ్యుడు మానుగుంట మహీధర్‌రెడ్డి అన్నారు.సోమవారం ఉదయం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కందుకూరులోగృహసారధులు ప్రతి గృహాన్ని 99.4శాతం సందర్శించారని తెలియజేశారు.నియోజకవర్గంలో సైతం గృహసారధులు 98శాతం తమ లక్ష్యాలను సాధించారని వివరించారు.సీఎం జగన్మోహన్‌రెడ్డి పట్ల సానుకూల దృక్పదంతోప్రజలు ఉన్నారని చెప్పారు.ఆయా గృహస్తుల పూర్తి అనుమతితో వారి గృహాలకు జగనన్న స్టిక్కర్లు అతికించడంజరుగుతుందని చెప్పారు.ప్రతిపక్ష పార్టీ సచివాలయ వ్యవస్ధ గురించి నాడు అర్ధరహితంగా విమర్శించి నేడు అధికారంలోకి వస్తే సచివాలయ వ్యవస్థను తొలగించమని చెప్పడం ఈ సచివాలయ వ్యవస్థ పనితీరే నిదర్శనమన్నారు.అయితే టిడిపి రెండు నాలుకల ధోరణి అవలంభిస్తున్నట్లు చెప్పారు.కొంత మంది ఓనమాలు తెలియని వారుఅసబద్ధంగా మాట్లాడుతున్నారని,దీనివల్ల వారే ప్రజల్లో చులకన భావనకు గురిఅవుతారని చెప్పారు.సంక్షేమ పథకాలు అందడంలేదు అని చెప్పేవారు లేరని చెప్పారు.గడిచిన నాలుగేళ్లలో కందుకూరులో ఎక్కడా ఎలాంటి ఘర్షణలు లేవని ఇది శాంతివంతమైన పరిపాలన అని గుర్తుచేశారు.భవిష్యత్తులో కూడా ఇదే తరహా పరిపాలనకందుకూరులో ఉంటుందని దీనికి అందరూ సహకరించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం తప్పిదాలవల్ల కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతున్నాయని వివరించారు.అలాగే ఫీజు రీయంబర్స్‌మెంట్‌బకాయిలు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వచ్చిన తర్వాత చెల్లించారని గుర్తుచేశారు.నియోజకవర్గంలో జాతీయరహదారి నిర్మాణ పనులు,రామాయపట్నం పోర్టు పనులు శరవేగంగా సాగుతున్నాయని తెలియజేశారు.మరో 5నెలల్లో రామాయపట్నంలో మొదటి ఓడ రావడం జరుగుతుందని ఒక్కరోజులో 30వేల టన్నుల రాయిని వినియోగించడం వల్ల ప్రపంచలోనే రామాయపట్నం పోర్టు రికార్డు కైవశం చేసుకుందన్నారు.ఇది అరుదైన ఘటన అని పేర్కొన్నారు.పెద్ద పారిశ్రామిక ఓడలు రాకుండా కుహానా పార్టీలు పోర్టు వద్ద నానాయాగీలు చేయడం సబబు కాదన్నారు.ఎమ్మెల్యే వెంట కృష్ణారెడ్డి,చీమల రాజా,ఎం.కిషోర్ తదితరులు ఉన్నారు.

## ముత్తుకూరు ఫిషరీస్ కాలేజీలో మేడే వేడుకలు



ముత్తుకూరు,మే1,ప్రభాతవార్త కార్మికుల దీక్షాదినం(మేడే) సందర్భంగా సోమవారం రోజు ముత్తుకూరు ఫిషరీస్ కాలేజీ నందు నెల్లూరు జిల్లా ఏపిఎఫ్‌యు కాంట్రాక్ట్‌అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కృష్ణమోహన్,ఎల్.రవి ఆధ్వర్యంలో డీన్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్ డాక్టర్ రవీంద్రకుమార్‌రెడ్డి,ఏపీ ఫిషరీస్ కాలేజీ అసోసియేట్ డీన్ డాక్టర్ రామలింగయ్య భారీకేక్‌ను కట్‌చ ఏసి కార్మికులకు అందజేశారు.అనంతరం కళాశాల డీన్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్ డాక్టర్ రవీంద్రకుమార్‌రెడ్డి,ఆసోసియేట్ డీన్ డాక్టర్ రామలింగయ్య,ప్రొఫెసర్స్ ధనపాల్,బాలసుబ్రహ్మణ్యం,మాధవన్,ఆసోసియేట్ ప్రొఫెసర్స్ అనుపమ,మాధవి ,ఆసిస్టెంట్ ప్రొఫెసర్ త్రివేణి,విజయకుమార్,డాక్టర్ ఆనంద్‌ప్రసాద్,ప్రభంజన్ కుమార్‌రెడ్డి ,మమత,శ్రీవిద్య,ప్రవీణ్‌కుమార్,రమ్య,రజిని,తదితరులు చెట్లునాటారు.అనరతం తిరుమలమ్మపాలెం,ఎగువమిట్ట కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ సిబ్బందికి మేడే శుభాకాంక్షలు తెలిపారు.

## బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

వింజమూరు,మే1ప్రభాతవార్త: బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లన్నీ పూర్తిచేశామని, భక్తులకు ఎలాంటి అసౌకర్యం తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని , సాంస్కృతిక కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామన్నారు .వింజమూరు మండల పోలీస్, వైద్యసిబ్బంది , ఇతర శాఖల అధికారుల సహకారంతో బ్రహ్మోత్సవాలు విజయవంతం చేస్తామని ధర్మకర్త అన్నపురెడ్డి మోహన్‌రెడ్డి తెలిపారు.

## 57 యూనిట్లు రక్తదానం

**కలువాయి మే 1 ప్రభాతవార్త** ఎస్‌టి ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆఫ్ ఆల్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యాక్షులు జి.పెంచలపుల్లయ్య ఆద్వర్యంలో సోమవారం నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో 57 యూనిట్లు రక్తాని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నెల్లూరు బ్రాంచ్ వారికి అందజేయడం జరిగింది.స్దానిక బివిఎన్‌ఆర్ జడ్‌పి హైస్కూల్ నందు మేడే సందర్బంగా యువకులు పాల్గొని రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రక్తదానం చేయడం వల్ల మనకు తెలియకుండానే ముగ్గురు వ ్యక్తులను కాపాడే మహత్తర భాగ్యమని పెంచలపుల్లయ్య తెలిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు జనార్ద్దన్‌రెడ్డి, జనసేన సభ్యులు యువకులు పాల్గొన్నారు.